# SSC PUBLIC EXAMS – TELANGANA STATE

**MODEL PAPER-2**

**SUB : తెలుగు ప్రథమభాష** **Class: X** **Paper-I**

**Time : 2 hours 45 min** **Max. Marks : 40**

**సూచనలు :**

1. మొదటి 15ని॥లు ప్రశ్నాపత్రం చదవండి. అర్థం చేసుకోండి.
2. పార్టు-ఎ కు సంబంధించిన సమాధానాలను జవాబు పత్రంలో రాయండి.
3. పార్టు-బిలో సమాధాలను ఆయా ప్రశ్నలదగ్గర కేటాయించిన స్థలంలోనే రాయాలి. దీనిని 'పార్టు-ఎ' జవాబు పత్రంలో జతచేయాలి.

## Part-A

**I స్వీయ రచన (వ్యక్తీకరణ-సృజనాత్మకత) (30 మార్కులు)**

**అ) ~~ఈ~~ క్రింది ప్రశ్నలకు ఐదు వాక్యాలలో సమాధానాలు రాయండి. 4×3=12**

1. "ఆకలి దప్పికలు కోపానికి కారణాలు" దీనిని నీవెలా సమర్థిస్తావు?
2. 'ఎవరి భాష వాళ్ళకు వినసొంపు' ఎందుకు రాయండి?
3. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, అపురూపమైన క్షణాల్లో మీరెట్లా స్పందించారో తెల్పండి?
4. పట్టణాలను 'ఇనప్పెట్టెలు' అని అనడంలో కవి ఉద్దేశం ఏమిటో రాయండి?

**II క్రింది వానిలో ప్రతిభాగం నుండి తప్పని సరిగా ఒక ప్రశ్నకు పదివాక్యాలలో సమాధానం రాయండి.**

5. 'శతక పద్యాలలో' అలవర్చుకునే మంచి విషయాలను తెల్పుతూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

మరణానంతరం కూడా జీవితానిచ్చే అవయవదానం యొక్క గొప్పతనాన్ని వివరించండి.

5. "కొత్త బాట" శీర్షిక కథను ఏవిధంగా సరిపోయిందో నిరూపించండి?

(లేదా)

భాగ్యరెడ్డి వర్మ ఆదిహిందువుల కోసం చేసిన కృషిని వర్ణించండి?

7. 'రామాయణం నాడు-నేడు అనుసరనీయ గ్రంథం' ఎలాగో రాయండి?

(లేదా)

రామరావణ యుద్ధాన్ని వివరించండి?

**Part-B** సమయం : 30ని॥

II బాషాంషాలు (పదజాలం) $2\times{}^{1}/_{2} = 10$

అ) కింద పదాలను సొంత వాక్యాలలో రాయండి 2×1=2

1. పసందు

2. జంకని అడుగులు

ఆ) కింది వానికి సరైన సమాధానం గుర్తును (అ/ఆ/ఇ/ఈ) బ్రాకెట్లో రాయండి. $16\times{}^{1}/_{2}=8$

3. రాజులు 'వేదండము' లెక్కి ఊరేగుతారు. గీత గీసిన పదానికి అర్థం రాయండి. ( )

అ) ఏనుగు ఆ) పల్లకి ఇ) గుఱ్ఱము ఈ) కారు

4. వసంత 'హస్తవాసి' చాలా మంచిదని అందరంటారు. గీతగీసిన పదం అర్థం. ( )

అ) చేయి ఆ) చేతి చలువ ఇ) కరము ఈ) చేతిగీత

5. రండి 'భుక్తిశాలకు' వెళ్ళి భోజనం చేద్దాం. (సరైన అర్థం గుర్తించండి) ( )

అ) భోజనాలు ఆ) భోజనాలగది ఇ) భోజనశాల ఈ) వంటగది

6. మా ఇంట్లోని ఆడవాళ్ళు 'రివాజుగా' ఉంటారు. అర్థం గుర్తించండి. ( )

అ) క్రమంగా ఆ) పద్ధతిగా ఇ) సంప్రదాయం ఈ) ఆచారంగా

<u>గీత గీసిన పదాలకు పర్యాయపదాలు గుర్తించండి.</u>

7. రాజులు "కృపాణముతో" యుద్ధం చేస్తారు. ( )

అ) ఖడ్గము, కత్తి ఆ) కత్తి, బాణం ఇ) కత్తి, భల్లము ఈ) కత్తి, చాకు

8. "పల్లెలో" చాలా మార్పులు వచ్చాయి. ( )

అ) గ్రామం-నగరం ఆ) గ్రామం,జనపదం ఇ) గ్రామం, పల్లె ఈ) పల్లె, ఊరు

9. 'పొగడ్త, స్తోత్రం' ఈ పదాలకు చెందిన పర్యాయపదం ఏది. ( )

అ) ప్రశంస ఆ) మెప్పు ఇ) అభినందన ఈ) స్తుతి

10. 'కనకం' ఈ పదానికి సరిపడని పదాన్ని గుర్తించండి ( )

అ) బంగారం ఆ) రజతం ఇ) హేమం ఈ) సువర్ణం

11. 'విష్ణువు'నకు వికృతి పదం గుర్తించండి ( )

అ) వెన్నుడు ఆ) శివుడు ఇ) విన్నుడు ఈ) కన్నయ

12. నా "<u>కార్యము</u>" పూర్తి కాలేదు, గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి. ( )

అ) కరము ఆ) కర్జము ఇ) కారయము ఈ) పని

13. 'జమునకు '<u>మిత్తి</u>' అంటే ఎంతో భయపడుతుంది, గీతగీసిన పదానికి ప్రకృతి పదం ఏది.( )

అ) మృత్యువు ఆ) మితియ ఇ) మృతము ఈ) మరణం

14. శ్రీధర్ అమ్మ మీద అందమైన "<u>కైత</u>" రాశాడు, ప్రకృతి పదం గుర్తించండి. ( )

అ) కవిత్వం ఆ) కవిత ఇ) కథ ఈ) కావ్యం

15. "అధ్యక్షుడు" పదానికి వ్యుత్పత్త్యర్థం గుర్తించండి. ( )

అ) కార్యక్రమము నడిపించువాడు ఆ) పని చేసేవాడు

ఇ) పని కల్పించువాడు ఈ) చర్యలను కనిపెట్టి చేసేవాడు

16. "భాషింపబడునది" వ్యుత్పత్త్యర్థం గుర్తించండి. ( )

అ) మాట ఆ) పాట ఇ) భాష ఈ) నోరు

17. 'చోటు, పుణ్యస్థానం, శరీరం, ఈ పదాలకు నానార్థం గుర్తించండి. ( )

అ) స్థలం ఆ) దేహం ఇ) క్షేత్రము ఈ) యాత్ర

18. "అంబరం" కు నానార్థాలు గుర్తించండి. ( )

అ) వస్త్రం, ఆకాశం ఆ) బట్టలు, బుట్టలు సి) ఆకాశం, నింగి ఈ) వాన, వస్త్రం